### సీఎంఆర్‌లో మాస్టర్ ట్రైనింగ్

మేడ్చల్, జూన్ 21 : గుండ్లపోచం పల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో శుక్ర వారం మేరా యువ భారత్ కార్యక్ర మంలో భాగంగా అధ్యాపకులు మా స్టర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చైర్మన్ గోపాల్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలలకు చెందిన 60మంది అధ్యాపకులు శిక్షణకు హాజ రయ్యారు. వీవీఐటీ కళాశాల ఆచార్యు డు భక్తాసింగ్, సీఈవో అభినవ్‌రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, డీన్ సృజన్ రాజు, భాస్కర్, కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ పీవో దుర్గాప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

### గోల్డ్‌షాప్ యజమానిని పరామర్శించిన ఎంపీ ఈటల

మేడ్చల్, జూన్ 21 : మేడ్చల్‌లో దుండగుల దాడిలో గాయపడిన జగ దాంబ జ్యూవెల్లర్స్ యజమాని శేషా రాంను శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్ దవాఖానాకు వెళ్లి పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా పోలీ సులు చర్యలు తీసుకోవాలన్నారు.

**నిందితులను పట్టుకోవాలి : ఎమ్మెల్యే రాజాసింగ్**

నిందితులను వెంటనే పట్టుకోవా లని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. జగదాంబ జ్యూవెల్ల ర్స్‌ను పరిశీలించారు. అనంతరం బాధి తుడిని దవాఖానాలో పరామర్శిం చారు. బీజేపీ నాయకులు విక్రమ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నందారెడ్డి పాల్గొన్నారు.

**హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలి : ఎమ్మెల్యే**

మేడ్చల్ రూరల్ : హిందూ దేవాల యాలపై జరుగుతున్న దాడులను అరి కట్టి, దుండగులను శిక్షించాలని గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశాడు. మేడ్చల్ మండలం డబిల్‌పూర్ గ్రామంలో దుండగుల దాడిలో ధ్వంస మైన సీతారాముల ఆలయాన్ని ఎమ్మె ల్యే సందర్శించి మాట్లాడారు. ఎంపీటీ సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

# చిరస్మరణీయుడు.. ప్రొఫెసర్ జయశంకర్

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

అల్వాల్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

మల్కాజిగిరి, జూన్ 21: ప్రొఫెసర్ జయ శంకర్ సార్ చిరస్మరణీయుడని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా అల్వాల్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మర్రి, ఎంపీ ఈటల రాజేందర్, బుద్ధపూర్ణిమా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశ ఉద్య మా ల్లో ప్రొఫెసర్ ఉద్యమించారని కొనియా డారు. జయశంకర్ సార్ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సునీతరాముయాదవ్, నాయకులు సురేందర్‌రెడ్డి, అంజయ్య, జేపీసీ వెంకన్న, రాయుయాదవ్, ఉపేందర్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, అనిల్‌కిశోర్, ఢిల్లీ పరమేశ్, కరంచంద్, రాజే శ్‌ఖన్నా, సురేశ్, జామా, సరిత, సులోచన తది తరులు పాల్గొన్నారు.

**ఉద్యమాల ఉద్దండుడు.. జయశంకర్ సార్**

జవహర్‌నగర్ : ప్రత్యేక తెలంగాణ ఉద్య మానికి ఊపిరి పోసిన ఉద్దండుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధం తిని పురస్కరించుకుని జవహర్‌నగర్ కార్పొరే షన్‌లోని కేసీఆర్ కూరగాయాల మార్కెట్ సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు లావణ్యసతీశ్‌గౌడ్, సంగీతారాజశేఖర్, నాగరాణివెంకటేశ్‌గౌడ్, శారదామనోధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, శ్రీకాంత్‌యాదవ్,మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేందర్, సోమాచారి, ప్రసాద్‌గౌడ్, రమేశ్‌చారి, వెంకటేశ్, విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**బోడుప్పల్‌లో..**

బోడుప్పల్ : మున్సిపల్ కార్పొరేషన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్య క్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తెలం గాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్పొరేటర్లు, నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో పార్టీ ప్రధానకార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు కొత్త రవిగౌడ్, రామచంద్రారెడ్డి, కొత్త చక్రపాణి, యాదగిరి, ప్రతాప్‌రెడ్డి, శ్రీధ ర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీపీ కార్యాలయ ఆవరణలో..**

మేడ్చల్ : తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎంపీపీ కార్యాలయ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్య మంలో జయశంకర్ సార్ చేసిన పోరాటాలను కొనియాడారు. ఎంపీపీ రజితారాజమల్లా రెడ్డి, భాస్కర్‌యాదవ్,దయానంద్‌యాదవ్, రాజమల్లారెడ్డి, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

**ఉద్యమ భావజాలాన్ని రగిలించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్**

నేరేడ్‌మెట్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ స్వరాష్ట్ర ఆకాంక్షలు, ప్రజల్లో ఉద్యమ భా వజాలాన్ని రగిలించారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశం కర్ సార్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గౌతంనగర్ డివిజన్ ఈస్ట్ ఐఎన్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, త్యాగనిరతిని కొనియాడారు. తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చూపిన తొవ్వ అందరికీ మార్గదర్శకమైందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, జీకే హన్మంత రావు, చిన్నయాదవ్, ఉపేందర్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, ఖలీల్‌భాయ్, ఉపేందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ చౌరస్తాలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జవహర్‌నగర్ మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, తదితరులు

చర్లపల్లి పారిశ్రామికవాడలో కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్ర హం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, తదితరులు

చర్లపల్లి : జయశంకర్ సార్‌కు నివాళులర్పించిన టీయూఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు గగన్‌కుమార్, తదితరులు

ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, తదితరులు

మేడ్చల్ : ఎంపీపీ కార్యాలయ ఆవరణలో జయశంకర్ సార్‌కు నివాళులర్పించిన ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మల్లాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, జూన్ : ఉప్పల్ నియోజకవ ర్గంలోని ప్రతి డివిజన్‌లో దశల వారీగా అభి వృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం బ్రహ్మపురికాలని, నాగలక్ష్మీనగర్, మల్లాపూర్ ఐడీఏ ప్రధాన రహదారిలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి రూ. 42 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభి వృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సదరు కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బంగారు మైసమ్మకు ఎమ్మెల్యే పూజలు**

రామంతాపూర్ : రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలో వెలసిన బంగారు మైసమ్మ దేవా లయ 17వ వార్షికోత్సవం శుక్రవారం వైభ వంగా జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పసుల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు,శ్రీకాంత్‌గౌడ్, మోహన్‌బాబు, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్, సురేశ్, ఆనంద్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి అంత్యక్రియలు పూర్తి

మల్కాజిగిరి, జూన్ 21: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి అంత్యక్రియలు శుక్రవారం మధ్యా హ్నం తిరుమలగిరిలోని స్వర్గధా మంలో నిర్వహించారు. అల్వాల్ లోని పంచశీల కాలనీలో నివసి స్తున్న ఎమ్మెల్యే భార్య రూపాదేవి గురువారం సాయంత్రం ఆత్మహత్య చేసు కున్న విషయం తెలిసిందే. రూపాదేవి పార్థివ దేహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సత్యంను ఓదార్చారు.

## ఆర్‌యూబీ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, జూన్ 21: గౌతంనగర్ డివిజ న్‌లోని రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి రైల్వే అధికారులు, జీహె చ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునితారాముయాదవ్‌తో కలిసి శుక్రవారం ఆర్‌యూబీ స్థల పరిశీలన చేశారు. తక్షణమే ప్రతిపాదనలను తయారు చేయాలని అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు ఏడీఎం. రవిప్రకాశ్, ప్రాజెక్టు అధికారులు సుదర్శన్, జీహెచ్ఎంసీ ఇంజనీ రింగ్ లౌక్య, దివ్యజ్యోతి, బీఆర్ఎస్ నాయ కులు అంజయ్య, జేపీసీ వెంకన్న, రాము యాదవ్ పాల్గొన్నారు.

**కార్మికుల హక్కుల కోసం పోరాడుతా..: ఎమ్మెల్యే**

మల్కాజిగిరి : కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ పారిశ్రామి కవాడలో రానే ఇంజిన్ వాల్వ్స్ పరిశ్రమలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఎంఎస్ అభ్యర్థిపై 40ఓట్ల మెజారిటీతో బీఆర్‌టియూ అభ్యర్థి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్‌రెడ్డి గెలిచారు. 117ఓట్లకు గాను 116 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కార్మికల వేతన సవరణతో పాటు ఈఎస్ఐ, పని గంటల విషయమై యాజమాన్యంతో చర్చిస్తానన్నారు.

## నాచారంలో కూలిన భారీ వృక్షం.. తప్పిన ప్రమాదం

ఉప్పల్, జూన్ 21 : నాచారంలోని అన్న పూర్ణకాలనీలో ఓ భారీ వృక్షం నేలకూలింది. నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డుపై చెట్టు కూలిన సమయంలో ఎవరూ ప్రయాణించకపోవ డంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. అయితే రోడ్డు పక్కన ఉన్న కారుపై చెట్టు పడ టంతో పాక్షికంగా ధ్వంసమైంది.

## ప్రతాపసింగారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రతాపసింగారంలో పాఠశాల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్, జూన్ 21 : మండలంలోని ప్రతాప సింగారం గ్రామంలో రూ. 50.50 లక్షలతో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.మాజీ ఎమ్మెల్యే సుధీ ర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకు లతో కలిసి ఆయన గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గదుల మర మ్మతులకు రూ. 5లక్షలు, భూగర్భ డ్రైనేజీ నిర్మా ణానికి రూ.5.5లక్షలు, మినీ ఫంక్షన్ హల్, కిచెన్, టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, మహిళా భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, అంగన్‌వాడీ-2 భవన నిర్మా ణానికి రూ.10 లక్షలతో చేపట్టే పనులకు జడ్పీ చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ గీతా రెడ్డి, ఏఈ జగపతిబాబు, కార్యదర్శి కవిత, హెచ్ఎం రవికుమార్, నాయకులు కర్రె రాజేశ్,కుమార్, చంద్రమౌళి, బాల్‌రాజ్,

## 'అరోరా'లో ఘనంగా టెక్నో కల్చరల్ ఫెస్ట్

ప్రొఫెసర్ సుధకు జ్ఞాపికను అందజేస్తున్న అరోరా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మాధవి

రామంతాపూర్,జూన్ 21 : రామంతా పూర్ అరోరా పీజీ కళాశాలలో శుక్రవారం టెక్నో కల్చరల్ ఫెస్ట్ అన్వేషణ-2024 ఘనంగా జరిగింది. ఉస్మానియా యూనివ ర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.సుధ,హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ విభాగాధిపతి పాను గోటి రవిశంకర్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయ వాది సోమభరత్‌కుమార్ ముఖ్య అతిధు లుగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిం చారు. బిజినెస్ మేనేజ్ మెంట్ లో విద్యార్థు లకు మంచి అవకాశాలున్నాయన్నారు. విద్యతో పాటు జీవ నైపుణ్యాలు పెంచుకోవా లన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీశ్ కుమార్,దేవేందర్‌రావు, డాక్టర్ మధుబాల, డాక్టర్ శిరీషా,మెహమ్మద్ ఇస్మాయిల్,సుభా షిణి, రెండు వందల కళాశాలల నుంచి రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 21 : విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నా.. పోటీ ప్రపం చంలో నిలదొక్కుకోవాలన్నా.. సాంకేతిక పరి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సాఫ్ట్ కంప్యూ టింగ్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్, ఇంటిలిజెంట్ మాన్‌ఫ్యాక్చరింగ్ అండ్ ఎనర్జీ సస్టెనిబులిటీ అంశాలపై గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి సెట్‌లో శుక్ర వారం రెండు రోజుల అంతర్జాతీయ సద స్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశంతో రోజురోజుకు మార్పులు వస్తున్నాయని, వాటిని ఎప్పటిక ప్పుడు తెలుసుకోవాలన్నారు. సైయెంట్ లిమి టెడ్ వ్యవస్థాపక చైర్మన్ బీవీఆర్ మోహన్ రెడ్డి, కేఐఐటీ ప్రొఫెసర్ చంద్ర సతపతి, యూఎస్ఏ అడెల్ఫీ డీన్ మురత్ ఈరోగుల్, మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ శాలినీరెడ్డి, యూనివ ర్సిటీ వీసీ వీఎస్‌కే రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, డీన్‌లు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- అంతటా యోగా డే..
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

మేడ్చల్, జూన్ 21(నమస్తే తెలంగాణ): ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యాశాఖధికారి రఘునాథస్వామి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరే ట్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది వివిధ యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, జిల్లా పోగ్రాం అధికారులు సర స్వతి, సంధ్యారాణి, గీతా ప్రసాద్, యోగా శిక్ష కురాలు అనూషారాణి పాల్గొన్నారు.

**మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్టులో..**

చర్లపల్లి : కుషాయిగూడలో మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా కోర్టులో యోగా దినోత్సవం నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి బాల భాస్కర్‌రావు , అడిషనల్ జిల్లా న్యాయమూర్తి రఘునందన్‌రావు, ఇతర న్యా యమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కుషాయిగూడ జిల్లా కోర్టు అవరణలో యోగా చేస్తున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, తదితరులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో యోగాసనాలు వేస్తున్న సిబ్బంది

రామంతాపూర్ : నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్‌లో యోగాసనాలు వేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి, తదితరులు

చర్లపల్లి కేంద్ర కారాగారంలో యోగా చేస్తున్న కేంద్ర కారాగారం సిబ్బంది, ఖైదీలు

ఉప్పల్: నాచారం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

### ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా రామస్వామి

మేడ్చల్, జూన్ 21 : తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభా గం జిల్లా అధ్యక్షుడిగా దుబ్బ రామ స్వామి ముదిరాజ్ నియమితుల య్యారు. శుక్రవారం ఆయనకు మహా సభ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పండుగ బాలు ముదిరాజ్, మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ముది రాజ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లా డుతూ ముదిరాజ్ యువతను ఐక్యం చేస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పీర్జాదిగూడ, జూన్ 21: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం.. సిద్దిపేటకు చెందిన పరశురాములు (35) చెంగిచర్ల ఇందిరానగర్‌కాలనీలో కుటుంబసభ్యులతో ఉంటూ.. స్థానికం గా మేకల మండీలో పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బైక్‌పై మేడిపల్లి నుంచి వెళ్తుండగా చెంగిచర్లలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో డీసీఎం వాహనం వెనుక నుంచి అత డిని ఢీకొట్టింది. దాంతో తలకు తీవ్ర గాయా లై పరశురాములు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

### హైదరాబాద్ కీ షాన్ ఉస్మానియా దవాఖాన

సుల్తాన్‌బజార్ : ఉస్మానియా దవాఖానలో మోడ్రన్ కిచెన్‌ను ప్రారంభించి, డైట్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, తదితరులు

## వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ,జూన్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచ్ లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, ఎంబీఏ (టెక్నా లజీ మేనేజ్‌మెంట్) మొదటి సెమిస్టర్, మూడేళ్ల ఫార్మ్‌డీ, ఆరేళ్ల ఫార్మ్‌డీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్ సైట్ www.osmania.ac.inలో చూసుకో వచ్చని సూచించారు.

**బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా ఫీజు స్వీకరణ**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రో లర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమి స్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును వచ్చే నెల 2 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుంతో 8 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు.

**వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసి నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినే షన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలి పారు. బీఈడీ (ఓడీఎల్) మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి, మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యు కేషన్ (ఎంపీఈడీ) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 3నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. దూరవిద్యాకేంద్రం ద్వారా అందించే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 25 నుంచి నిర్వహిం చనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీ ల పూర్తి వివ రాలను www.osmania.ac.in వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**6 నుంచి సీపీజీఈటీ పరీక్షలు**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరి ధిలో అన్ని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వ హించే సీపీజీఈటీ - 2024 పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫె సర్ ఐ. పాండురంగారెడ్డి తెలిపారు. సీపీజీఈ టీని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహి స్తోంది. ఇందులో భాగంగా 45 సబ్జెక్టులలో పరీక్షలను వచ్చే నెల 6 నుంచి 15 వరకు రోజూ మూడు సెషన్లలో ఈ పరీక్షలు జరుగు తాయని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను వచ్చే నెల 3 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తామని వివరిం చారు. ఇతర వివరాలకు www.osmania. ac.in,www.cpget.tsche.ac.in, వెబ్ సైట్లలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my clients, **1) Mr. Manda Rakesh Kumar, 2) Snehitha Sabbana and 3) Keerthi Manasa Pothula 4) Bandari Vishnu Vardhan** this notice is hereby given to the general public that my client are intending to purchase the properties being Plot No.41 Part (Demolished H.No.23-49/40/2) in Sy.No. 24,25 & 26, admeasuring 150 Sq.Yds, situated at Chilkanagar, Uppal, under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District and Plot No.40 Part &41 Part (Demolished H.No.23-49/40/2) in Sy.No.24,25 & 26, admeasuring 150 Sq.Yds, situated at Chilkanagar, Uppal, under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District respectively from **Mr. C. Chandra Shekar Reddy,** who has acquired the same from his wife Mrs. C. Anuradha vide two Gift Deed i.e Doc. No. 7828 of 2024 dated 13.06.2024 and 7829 of 2024 dated 13.06.2024 respectively. Mrs. C. Anuradha in turn has purchased the entire property i.e H.No.23-48/40/2, on Plot No. 40 Part & 41 total admeasuring 300 Sq.Yds, vide a Registered Sale Deed bearing document No. 888 of 2023 dated 27.01.2003 from Rana Prathap Singh and others. It is informed to the general public that, **Mr. C.Chandra Shekar Reddy** has lost/misplaced the original link document of the property i.e Registered Sale Deed bearing document No. 888 of 2023 dated 27.01.2003 in favour of Mrs. C. Anuradha and the same is not available in original with him. It is further informed that my clients are intending to purchase the property by availing a loan from a Bank/NBFC/FI, hence if any person who has found or who finds the above mentioned Title deed, may return the same by way of 'Registered Post' to the address given below or inform the undersigned by telephone further any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **15 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- **Sriram Regani,** Advocate
Flat no.307, MNK'S Vittal's Central Court
New Bhoiguda, Secunderabad-500003.